పెన్ పవర్ ప్రకాశం



# దోమలు బాబోయ్.. దోమలు

దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టండి
ప్రజల అవసరాలను గుర్తించండి
సాయంత్రం వేల దోమల
ఉధృతి అధికంగా ఉంది
పంచాయతీ అధికారులకు శ్రద్ధ ఏది
ప్రజల పట్ల జాలి దయ చూపండి
మురికి కాల్వల శుభ్రత ఏది



**పెన్ పవర్, కంభం జూలై 17:**

దోమలు బాబోయ్ దోమలు సాయంత్రం 6 దాటితే ప్రజలు నరకం చూస్తున్నారు కనీసం ఫాగింగ్ అయిన చేయండి. ప్రజల అవసరాలు గుర్తించండి శుభ్రత పరిశుభ్రత ఎక్కడ. మురికి కాలువలు తాండవం చేస్తున్నాయి. కంభం కందులాపురం ప్రాంతాలలో దోమల బెడద పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఫాగింగ్ నిర్వహించడమే కాక పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు . మేజర్ పంచాయతీలు అయినప్పటికీ సాయంత్రం 6 గంటల అనంతరం దోమల ప్రతాపం చూపిస్తున్నాయి .దోమల ఉధృతి వలన ప్రజలు అనారోగ్యం బారిన పడకముందే జాగ్రత్త గా ఫాగింగ్ యంత్రాలు తెప్పించి ప్రతి వార్డులో ఫాగింగ్ నిర్వహించాలి . గ్రామంలో మురికి కాలువల పరిస్థితి పరిశీలించి అక్కడ ఎక్కువగా ఫాగింగ్ యంత్రాలతో దోమల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాలి . దోమల నివారణ కు ప్రతి కుటుంబ సభ్యులు వారి ఇంటి వద్ద మురికి నీరు లేకుండా చూడాలని కోరారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలి . పంచాయతీ సిబ్బంది సహకారంతో పనులు చేపట్టాలని అనేక మంది కోరుతున్నారు. వర్షాభావ పరిస్థితుల వలన డ్రైనేజీ వలన దోమలు బెడద విపరీతంగా ఉంది. వీటిపై ఆయా పంచాయతీల వారు దృష్టిపెట్టాలని ప్రజల అవసరాలను కూడా గుర్తించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# వచ్చే ఎన్నికల్లో ఎవరికి పుట్టగతులు ఉండవో చూసుకుందాం

నా అవగాహన నాకు తెలుసు
మీరు చెప్తే తెలుసుకునే స్థితిలో నేను లేను
రెచ్చగొట్టే పనులు మానుకొని బాధ్యతగా ప్రవర్తించడం నేర్చుకోండి
నియోజకవర్గ రైతులందరికీ అండగా ఉంటా
మీరు చేసిన పాపాల వల్లే 11 సీట్లకు పరిమితమయ్యారు
కందుకూరును ప్రకాశంలో కలిపిన తర్వాతే ఎన్నికలకు వెళ్తాం
చంద్రబాబు పై నమ్మకంతోనే పరిశ్రమలు రాక
జగన్ విధ్వంసం వల్లే పరిశ్రమలు పారిపోయాయి
ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

వచ్చే ఎన్నికలలో ఎవరికి పుట్టగతులు ఉండవో చూసుకుందామని ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ సలహాలు సూచనలు ఎవరు ఇచ్చిన స్వీకరిస్తానని అంతేగాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని తన అవగాహన తనకు తెలుసని మీరు చెప్తే తెలుసుకునే స్థాయిలో నేను లేనని ఘాటుగా హెచ్చరించారు. నియోజకవర్గానికి లక్ష కోట్ల పెట్టబడులు తెస్తున్నానని చెప్పిన పెద్దమనిషి అవి ఎక్కడ దాచారో చెప్పాలని అన్నారు.ఇండోసోల్ పరిశ్రమ వచ్చేటప్పుడు గత ప్రభుత్వ హయాంలో మాలకొండ, దొనకొండ ప్రభుత్వ భూముల్లో పెట్టమని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అప్పుడు మీరు ఎందుకు చెప్పలేదని నిలదీశారు. కరేడు రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని ఎవరెవరో వచ్చి సృష్టించే అపోహలు నమ్మవద్దని ఇది రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. ఒక్క కరేడు మాత్రమే కాదు నియోజకవర్గ రైతులందరికీ తన అండగా ఉంటానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నిర్మించిన కాలనీలో గత ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. బలవంతపు భూసేకరణ ఉండదని రైతుల ఇష్ట ప్రకారమే ఉంటుందని అన్నారు. ఇండో సోల్ కంపెనీకి టీఎంసీల నీరు అవసరమవుతుందని కావున సముద్రపు నీరుని రీసైక్లింగ్ చేసి వారు వాడుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. 2022లో ఇండోసోల్ కంపెనీకి 4,800 ఎకరాలు సేకరించామన్నప్పుడు ఒక్క ఎకరం కూడా వారికి ఎందుకు అప్పగించ లేదన్నారు. రావూరు గ్రామానికి ఎకరాకు16 లక్షలు గత ప్రభుత్వం ఇస్తే తాము చంద్రబాబుతో మాట్లాడి 20 లక్షలు ఇప్పించామని అన్నారు. కావున రైతులను భయభ్రాంతులకు గురి చేయవద్దని అన్నారు. కరేడు సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. బిపిసిఎల్ లాంటి పెద్ద కంపెనీలను తీసుకువచ్చి పారిశ్రామిక రంగ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఒక నాయకుడు మాలకొండలో పెట్టమని, మరొక నాయకుడు కనిగిరిలో భూములు ఉన్నాయని చెప్తున్నారని గత ప్రభుత్వంలో ఇదే మాటను అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎందుకు చెప్పలేదని అన్నారు. ఇలాంటి విధ్వంస చర్యల వల్లే మీరు 11 సీట్లకు పరిమితమయ్యారని అన్నారు. పార్టీ ఉనికి కోసమే రైతులను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. మీరు చేసిన విధ్వంసం వల్లే అమర రాజా లాంటి పెద్ద సంస్థలు మన రాష్ట్రం నుండి పారిపోయాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కమిట్మెంట్తో పని చేస్తున్నారని అన్నారు. కందుకూరు నియోజకవర్గానికి గత ప్రభుత్వం హయాంలో మీరు చేసిన అభివృద్ధి చెప్పండని ఒక్క ఏడాదిలో నియోజకవర్గానికి మేము చేసిన అభివృద్ధి చెపుతామని రామకృష్ణాపురం ఉప్పరపాలెం గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రావలసిన ప్యాకేజీ మాట్లాడతామని 70 శాతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలిపిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కమిటీ వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీ నరసింహం, కృష్ణారెడ్డి, కల్లూరి శైలజ, చదరవాడ కొండయ్య, నాదెళ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో 'కూటమి' విఫలం

ఇంచార్జి బుర్రా మధుసూదన్
హామీల అమలులో కూటమి మోసం
రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతాం
సీఎం చేసిన దగాను ఇంటింటికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
2029లో జగనన్నను మళ్ళీ సీఎం ను చేసుకుందాం
చెంచురెడ్డిపాలెంకు గ్రామ రైతు నరాల శ్రీనివాసులురెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని హామి.








**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 17:**

సుపరిపాలన అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేసారని ఆయన ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రమైన గుడ్లూరులోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ)కార్యక్రమంపై గుడ్లూరు మండలంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ " అనే క్యూఆర్ కోడ్ ఉండే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. అక్రమ అరెస్టులతో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజలు మోసపోయారని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దన్నారు. పార్టీ పూర్వవైభవం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అలాగే మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇచ్చినమాట నిలబెట్టుకునే నేతగా ఇప్పటికి వైయస్ జగనన్న పై ప్రజల్లో ఆదరణ ఉందని అన్నారు. నియోజకవర్గంలో 2029 ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. చంద్రబాబు హామీలను నమ్మి ప్రజలు ఓట్లేవేస్తే ప్రజలను మోసగించారని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగ కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి సీఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని బుర్రా వైసీపీ శ్రేణులకు సూచించారు. ఇటీవల అప్పుల భాదతో ఆత్మహత్య చేసుకున్న చెంచురెడ్డిపాలేం గ్రామానికి చెందిన నరాల. శ్రీనివాసులురెడ్డి కుటుంబాన్ని పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిదంగా వారి కుమారుడు నరాల రాజశేఖర్ కు ఒక లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 17**

అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ ఏడాది పాలనలో జరిగిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా పెన్షన్ను రూ. 4వేలకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా అమలు జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. తల్లికి వందనం పథకం కింద తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు పథకం వర్తించేలా చేశామని ఆయన అన్నారు. రాష్ట్రంలో విధ్వంసపాలన పోయి ప్రజాపాలనతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, ఎన్నికలలో వైసీపీకి 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో 38 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 24.26



లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. రూ. కోటి రూపాయలతో మోడల్ స్కూల్ కు వెళ్లే సిసి రహదారిని ప్రారంభించారు. అలాగే విజయ మార్తాండేశ్వరస్వామి కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు ఉగ్ర మాట్లాడుతూ ఇప్పటివరకు కనిగిరి నియోజకవర్గంలో 304 మంది లబ్ధిదారులకు రూ. 3.16 కోట్లు విలువచేసే చెక్కులను పంపిణీ చేసినట్టు



తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వివిఆర్ మనోహర్



రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డ సుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, ఐవి నారాయణ, పైడిమర్రి శ్రీనివాసులు, గౌడ్, కోట సురేష్, బేరి పుల్లారెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వంతోనే మైనార్టీల అభివృద్ధి అన్ని విధాల సాధ్యం





**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారానే మైనార్టీల అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని బిజెపి మైనారిటీ నాయకులు స్పష్టం చేశారు బుధవారం నాడు నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో భాగం పొదిలిలోని పలు ప్రాంతాల్లో వారు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ నాయకులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని ఇంటింటికి తిరిగి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ నాయకులు సయ్యద్ ఖాదర్ భాష, షేక్ రఫీ తోపాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మైథిలిని ఆశీర్వదించిన పామూరు మండలం వైఎస్సార్‌సీపీ నాయకులు



**పామూరు, పెన్ పవర్ జూలై17**

వైసీపీ నాయకులు ఒంటెలు ప్రసాద్ శ్రీమతి వెంగమ్మ ల కుమార్తె మైథిలి పుష్పాలంకరణ వేడుకలు మండలం బలిజిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు, తాళ్ల నాగేశ్వరరెడ్డి, కరణం వెంకట్రావు, చోడుబోయిన సంజీవ్, రామనబోయిన వెంకటేష్,శీదనబోయిన పెద్దన్న, శీదనబోయిన రమణయ్య, ఒంటెలు నాగ జయేంద్ర పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## గిద్దలూరు మండలం పొదలకుంటపల్లె సమీపంలోని చిన్నపల్లెలో హత్యాయత్నం





**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు మంలం పొడలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నపాలిలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిద్రస్తున్న భార్యా భర్తలపై నాగలి కర్రుతో తలపై మోదీ హత్యాయయత్నానికి పాల్పడిన వైనం తెలిసింది. దాయాదుల పొలం , ఆస్తి తగాదాలే కారణమని తెలిసింది. క్షతగాత్రుల కు తలల పై బలమైన గాయాలై రక్త స్రావం అధికంగాకావటంతో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం నంద్యాలకు ఉన్నతవైద్యం కోసం తరలించారు అర్ధరాత్రి పడుకున్న శనివారపు రమణరెడ్డి , వెంకటసుబ్బమ్మ లు తమ ఇంటిలో వరండాలో పడుకున్నారు. మంచి ఘాడనిద్రలో ఉన్న దంపతులపై గుర్తుతెలీని వక్తులు నాగలి కర్రుతో దాడి చేసి తలల పై బలంగా మోదారు , దాంతో దంపతుల ఇరువురికి తలపై బలమైన గాయాలయ్యాయి . ఇరుగుపొరుగు వారుగమనించి గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు . తలకుబలమైన గాయమై రక్త స్రావం కావటం తో పరిస్థితి విషమంగా ఉందని ప్రథమ చికిత్స అనంతరం నంద్యాల కు ఉన్నతవైద్యంకోసం తరలించారు. అన్న తమ్ముళ్ల ఆస్తి వివదాలే కారణం అని తెలుస్తుంది. గిద్దలూరు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆరాధన మహోత్సవ వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు






**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 17**

మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనకు సిఎస్పురం, పామూరు మండలాల టిడిపి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం అర్చకులు వేదమంత్రాలతో గోత్రనామాలతో ఆశీర్వదించి పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు పూజా కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, సిఎస్పురం మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, ఎన్ సి మాలకొండయ్య, అడుసుమల్లి ప్రభాకర్, శ్రీనివాసులు, కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాల కేశవరెడ్డి, పునుగుపాటి రవి, ప్రసాదు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, కొమ్మినేని వెంకట్రావు, చావా చంద్రశేఖర్, కోనంగి వెంకట కొండయ్య,చావా వెంకటసుబ్బయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### తెలుగుదేశం నాయకులు కుద్దూస్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ నగర పంచాయతీ పరిధి విభాగపు అధ్యక్షులు ముల్లాకుదుస్ చెప్పారు గురువారం నాడు పట్టణంలోని నవాబ్ మిట్ట ప్రాథమిక పాఠశాలలో పి ఫోర్ పథకం గ్రామ సభ జరిగింది సభకు స్థానిక రెండవ సచివాలయ కార్యదర్శి ఆర్ సుబ్బారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా కుద్దూస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదరికాన్ని నిర్మూలించాలనే సదుద్దేశంతో పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ఈ పథకం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేవిధంగా దాతలు, ధనవంతులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎండి గౌస్, షేక్ మహబూబ్ బాషా, ఎస్ అల్లా బకాష్ తోపాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అటకెక్కిన అభివృద్ధి పనులు

### రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల



**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు అటకెక్కాయ నీ రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి, ప్రముఖ టీవీ యాంకర్ ఆర్ శ్యామల తీవ్రంగా విమర్శించారు గురువారం సాయంత్రం ఆమె వైకాపా నాయకులతో కలిసి పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా శ్యామల విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పనులు మూలన పడ్డాయి అంటూ ఆమె విమర్శలు గుప్పించారు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేసేది రవ్వంత, చెప్పుకునేది కొండంత సామెత లాగా మారిందంటూ ఆమె ఆక్షేపించారు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 2003 వ సంవత్సరంలో పొదిలి పట్టణంలోని పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా రూపొందించి, ఇంటింటికి కులాయి ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్యను తీర్చేందుకు అప్పటి మార్కాపురం శాసనసభ్యులు కెపి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో 53 కోట్ల రూపాయల వ్యయంతో రూపొందించిన ప్రాజెక్టును ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం మూలన పడేసిందంటూ ఆమె తీవ్రంగా విమర్శించారు అంతేకాకుండా ప్రజల దాహార్తి తీర్చేందుకు చేపట్టవలసిన ప్రాజెక్టు ను నిర్లక్ష్యం చేయడమేమిటని ఆమె ప్రశ్నించారు అంతేకాకుండా పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని కూడా పగులగొట్టడం ప్రస్తుత పాలకుల వైఖరి కి అర్థం పడుతోంది అంటూ ఆమె శాపనార్థాలు పెట్టారు పొదిలి ప్రాంతాన్ని సాగు త్రాగునీటి సమస్యను తీర్చే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పథకాన్ని అమలు చేయకుండా ముఖ్యమంత్రితో పాటు పిఠాపురం పీఠాధిపతి పవన్ ఏం చేస్తున్నా రో అని ఆమె అపహాస్యం చేశారు ఇప్పటికైనా చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, రాష్ట్రంలో ప్రజాభివృద్ధి పనుల ను చేపట్టాలని రాష్ట్ర వైకాపా అధికార ప్రతినిధి శ్యామల కోరారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, కె వెంకటసుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి శ్రీనివాసులు, గుంటూరు పిచ్చిరెడ్డి, గుజ్జుల సుబ్బారెడ్డి, ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు

## బూత్ లెవెల్ అధికారులకు, సూపర్ వైజర్లలకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

**అర్ధవీడు, పెన్ పవర్ ,జులై 17**

మండలంలోని బూత్ లెవెల్ అధికారులకు , సూపర్ వైజర్లలకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించినట్లు స్థానిక తహశీల్దార్ నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం అర్ధవీడు మండల పరిషత్ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు నిర్వహించారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి యం. వెంకట శివ రామిరెడ్డి, అర్ధవీడు తహశీల్దారు సిఎచ్ . నాగార్జున రెడ్డి గారి అధ్యక్షతన, ఎలెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం ఖలీల్,, శ్రీ మీనిగ చిన్న అంకయ్య, మాస్టర్ ట్రైనర్ ద్వారా అందరు బూత్ లెవెల్ అధికారులు మరియు సూపర్ వైజర్లలకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం నందు ఎలక్షన్ కమీషన్ అఫ్ ఇండియా వారి సూచనల ప్రకారం ఆర్పీ యాక్ట్ 1950 సెక్షన్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్ ల గురించి, బిఎల్ ఓ యాప్ గురించి తెలియజేయజేశారు. ఆన్



లైన్ ద్వారా బూత్ లెవెల్ అధికారులకు పరీక్ష కూడా నిర్వహించడమైనది. అనంతరం ప్రతి ఒక్క బిఎల్ ఓ లకు ట్రైనింగ్ ప్రోగ్రాం నకు సంబంధించి సర్టిఫికేట్ అందజేశారు.

## పర్యావరణ యోధుడిని అభినందించిన ఎంపీడీఓ ఈశ్వరమ్మ




**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 17**

పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన సైకిల్ యాత్రతో ప్రజల్లో అవగాహన పెంచుతున్న కోయంబత్తూరు యువకుడు ముత్తు సెల్వన్‌ను కొనకనమిట్ల మండల అభివృద్ధి అధికారి ఈశ్వరమ్మ అభినందించారు.పది లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో దేశమంతటా యాత్ర చేస్తూ పచ్చదనం ప్రాధాన్యతను తెలియజేస్తున్న ముత్తు సెల్వన్ గురువారం కొనకనమిట్లకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ముత్తు సెల్వన్ ను స్వాగతించి చేసిన ప్రయాణ విశేషాలను అడిగి తెలుసుకున్నారు.పర్యావరణం కోసం చేస్తున్న విశేష సేవను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.అనంతరం ముత్తు సెల్వన్‌కు అవసరమైన నూతన సైకిల్ కొరకు తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ముత్తు సెల్వన్ యాత్ర యువతకు స్ఫూర్తిదాయకమని పచ్చదనం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకొచ్చే విధంగా చైతన్యం అవసరమని అన్నారు.అలాగే ముత్తు సెల్వన్ వంటి యువకులను ప్రోత్సహించాలని ఎంపీడీఓ ఈశ్వరమ్మ తెలిపారు.

# నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయ్యండి

## ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదాం

## ఎన్నికల హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచించిన చంద్రబాబు

## జగన్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ శ్రేణులు శాయశక్తులా కృషి చేయాలి

## పార్టీ కార్యకర్తలు, నాయకుల కష్టనష్టాలలో ఎల్లవేళలా తోడుగా ఉంటా

## మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

ఈ నెల 21వ తేదీ నిర్వహించబోవు గిద్దలూరు నియోజకవర్గ విస్తృత స్థాయి ఏర్పాట్లపై గురువారం ఆరు మండలాల పార్టీ శ్రేణులతో గిద్దలూరు లోని వైసీపీ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సోమవారం జరగబోవు నియోజకవర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని , ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదామని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారని విరుచుకుపడ్డారు.రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టు బడి సాయం ఇంతవరకూ అందలేదన్నారు. బీసీ లకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా.. నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.



చంద్రబాబు ఎన్నికల హామీలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించి, ఏ విధంగా మోసం చేశారో ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు నాగార్జునరెడ్డి పిలు పునిచ్చారు. కూటమి మోసాలను వివరిద్దాం ఏడాది పాలనలో కూటమి నాయకులను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన బాబుష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ 5 వారాల బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజక వర్గ సమావేశ అనంతరం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామగ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాల నను వివరించాలన్నారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

**క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలి...:** ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈక్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని నాగార్జున రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో ఆరు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## పొదిలి మండలంలో చురుగ్గా సాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పొదిలి ప్రాంతంలో చురుగ్గా సాగుతోంది ఈ మేరకు తెలుగుదేశం నాయకులు పొదిలితోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా సాగిస్తున్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను కూడా అందజేస్తున్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పొదిలి ప్రాంతంలో తెలుగుదేశం నాయకులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తూ అందరి చేత మన్ననలు పొందుతున్నారు.

## పొదిలిలో బి ఎల్ ఓ లకు శిక్షణా కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

పొదిలిలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఓటర్ల జాబితా సవరణ, ఇంటింటి పరిశీలన తదితర వాటి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పొదిలి మండల డిప్యూటీ తాసిల్దార్ ఎస్ సాజిదా, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి, శిక్షకులు బాల వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్లకు నియామక పత్రాలు అందచేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కమిటీ గా నియమితులైన బైలడుగు బాలయ్య యాదవ్ కు , కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కమిటీ గా నియమితులైన పూనూరు భూపాల్ రెడ్డి కి కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను చైర్మన్లు, కార్యవర్గ సభ్యులు దుశ్శాశాలువ పులమాలల్తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కమిటీ చైర్మన్లు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని , రైతు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పదవులు ఒకవిధంగా ముండ్లకిరీటాలేనని జవాబుదారితనగా పనిచేసి ప్రజల ,రైతుల మన్ననలు పొంది ఆపదవులకు వన్నె తెచ్చి పులాకిరీటాలుగా మార్చుకోవాలన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్లు , డైరెక్టర్లు జవాబుదారీ పనిచేయాలన్నారు. ఎప్పుడు రైతుల తో ప్రజలతో మమేకమై రైతులకు మేలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు గోడి ఓబుల్ రెడ్డి, తోట మహాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు బుడత మధుసూదన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓ గా భాద్యతలు చేపట్టిన మురళి



**త్రిపురాంతకం పెన్ పవర్ జులై 17**

త్రిపురాంతకం మండల డిప్యూటీ ఎంపిడిఓగా ఎం మురళి గురువారం భాద్యతలు చేపట్టారు. ఈయన దర్శి మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు.

## గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దుత్తా బాల ఈశ్వరయ్య





**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు పట్టణంలోని సొసైటీ బ్యాంకు చైర్మన్ గా గురువారం ఉదయం దుత్తా బాల ఈశ్వరయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు . మొదటగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యే కి నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్స్ లు, అందచేశారు. ఈ సందర్భంగా సొసైటీ బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బాల ఈశ్వరయ్య కి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని సొసైటీ బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. త్రిమెన్ కమిటీ మెంబర్స్ అయిన బద్రి గోపాల్ రెడ్డి, చల్లగల్ల ఆనందరావు లు పదవీ బాధ్యతలు చేపట్టారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

**వలేటివారిపాలెం పెన్ పవర్ జులై 17**


అవినీతి ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక వలేటివారిపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ..మోసం గ్యారంటీ. రీకాలింగ్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని అందరితో ఓట్ల వేయించుకొని ఇప్పుడేమో అన్ని పథకాలు ఇచ్చానని చెబుతూ మోసం చేసి ఎవరైనా పథకాలు ఇవ్వలేదంటే వాళ్ళ నాలుక మందం అంటున్నారని తెలిపారు. అందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఒక క్యూఆర్ కోడ్ ద్వారా మోసం రికార్డుగా ఇస్తున్నాడని చెప్పారు . క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు ఏం హామీలు ఇచ్చారో ఎంత నష్టపోయారో తెలుస్తుందన్నారు . అబద్ధాలని నిజం చేస్తున్నాయి . ఈ పచ్చ మీడియా చానళ్ళు అబద్ధాలని నిజంగా ఫేక్ ప్రచారం చేస్తున్నాయని




అందుకే ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త ఇంటింటి తిరిగి చంద్రబాబు నాయుడు మోసాలను తెలియపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాశీనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్







**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూలై 17**

మార్కాపురం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త ఇమ్మడి కాశీనాథ్ ను మార్కెటింగ్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జనసేన డైరెక్టర్లు కలిసారు. గురువారం స్థానిక జనసేన కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి కాశీనాథ్ ను సత్కరించారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మార్కాపురం మార్కెట్ యార్డు ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని రైతుల కష్టాలు,నష్టాలు తెలిసిన వాడినినని వెంకటరెడ్డి అన్నారు. వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ తరుపున మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్స్ గా పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, ప్రసాద్, చేతుల శ్రీనివాసులు, ఐనగంటి శైలజా నియమితులైన సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ నేతలు కార్యకర్తలు

**మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి నివాస ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకలు.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 17.**

కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస ప్రాంగణంలో గురువారం మల్లికార్జునరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేతలు సంజీవరెడ్డి ,గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా , బిజ్జాల తిరుమలరెడ్డి( కొమరోలు తెలుగుదేశం పార్టీ కన్వీనర్) గజ్జలకొండ నారాయణ (జనసేన జిల్లా కార్యదర్శి) , న్యాయవాది పాలుగుళ్ల విజయకుమార్ రెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ,పులకుర్తి వెంకటేశ్వర్లు ,మల్లికార్జున్ రెడ్డి మిత్రులు కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, బిన్నీ భాష ,షాను, నాయబ్ రసూల్ ,కరీముల్లా తదితర నేతలు కార్యకర్తల హర్షధ్వారాల మధ్య మల్లికార్జునరెడ్డి కేక్ కట్ చేసి నేతలు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డికి సంజీవరెడ్డి తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మండల తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, కొమరోలు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు .తన జన్మదిన వేడుకలకు హాజరై తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నేతలు ,కార్యకర్తలకు మిత్రులకు మల్లికార్జునరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పశువులబీడు భూమిని ఫారెస్ట్‌కి ఇవ్వవద్దని గ్రామస్తుల వినతి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 17**

మండలంలోని ఆనికాళ్లపల్లి రెవెన్యూ పరిధిలోని 5 ఎకరాల పశువుల బీడు భూమిని ప్రభుత్వ ఫారెస్ట్ శాఖకు అప్పగించవద్దని కోరుతూ గ్రామస్తులు మండల తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పరిధిలో గల భూమిని గత ప్రభుత్వం సర్వేనెంబర్ 106-3లో 355 ఎకరాలు ఫారెస్ట్ కు ఇవ్వడం జరిగిందని, 157 బి నేషనల్ హైవే నిర్మాణంలో కోల్పోతున్న రిజర్వు ఫారెస్ట్ భూములకు సంబంధించి రెండు రెట్లు అదనంగా రెవిన్యూ భూమిని ఫారెస్ట్ శాఖ వారికి బదిలీ చేయుటకు గ్రామ రెవెన్యూ భూములను సర్వే నిర్వహించి రెవిన్యూ అధికారులు పరిశీలించారు ఫారెస్ట్ శాఖ వారికి అప్పగించుటకు ఐదు ఎకరాల భూమిని గుర్తించారు కానీ ఇప్పుడు ఐదు ఎకరాల భూమిని ఫారెస్ట్ కు ఇచ్చినచో మా బ్రతుకుదేరువుకు వేరే మార్గం లేదు ఇప్పటికే మేత లేక పశు పోషకులు ఇబ్బందులుపడుతున్న తరుణంలో, పశువుల బీడు భూమిని తీసుకోవడం వల్ల మరింత సంక్షోభానికి దారితీస్తుందని తమ జీవనాధారమైన భూమిని ఇవ్వకుండా ఆపాలని , మేకలు గొర్రెల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని, ఈ భూమిని ఫారెస్ట్ శాఖ అధికారులకు కేటాయిస్తే ఇచ్చినచో జీవనం కోల్పోతామని అన్నారు మా రెవిన్యూ పరిధిలోని భూమిని ఫారెస్ట్ కి ఇవ్వకుండా ఉండాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు వినతి పత్రం అందజేసిన వారిలో ఎడవల్లి నారాయణరెడ్డి, షేక్ మౌలాలి, షేక్ అక్బర్, షేక్ నజీర్, పి నారాయణ, షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

## షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్**



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 17**

మార్కాపురం పట్టణంలో పెండింగ్ లోనున్న షాదీ ఖానా నిర్మాణాన్ని వెంటేనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. అనేక సంవంత్సరాలుగా ఈ షాదీ ఖానా పెండింగ్ లోనే ఉందని ఆయన తెలిపారు. 2024 లో అన్నా రాంబాబు తన సొంత నిధులతో ఈ షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నించారని, కానీ సగం పూర్తయ్యేసరికి ఎన్నికల కోడ్ రావడంతో నాడు ఆ నిర్మాణం ఆగిపోయిందన్నారు. ఇపుడు కూటమి ప్రభుత్వం వచ్చినా షాదీ ఖానా నిర్మాణం మాత్రం ముందుకు కదలడం లేదన్నారు. మార్కాపురం పట్టణంలో మైనార్టీలు అధికంగా ఉన్నారని, షాదీ ఖానా నిర్మాణం పూర్తయితే వారికి ఇది ఎంతో కలిసివస్తుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కూటమి సర్కార్ స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఈ షాదీ ఖానా నిర్మాణంను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసేందుకు పురమిత్ర యాప్ ను ప్రవేశ పెట్టిందని మునిసిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని ఎం.ఎస్.ఎం కాలేజిలో పురమిత్ర యాప్ గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి పన్ను, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్సు, ఖాళీ స్థలము పన్ను , చెల్లింపులు మరియు పిర్యాదులు తదితర 150 రకాల పౌర సేవలను ఈ యాప్ ద్వారా ఒకేచోట పొందవచ్చని తెలిపారు. ఈయాప్ ద్వారా కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలు సులభంగా సేవలను పొందవచ్చన్నారు. ఈయాప్ సమయాన్ని వృధా చేయడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తుందని తెలిపారు. విద్యార్థులందరూ పురమిత్ర యాప్ గురించి తల్లిదండ్రులకు, సహచరులకు ఆవగాహణ కల్పించాలన్నారు. పురమిత్ర యాప్ ను డౌన్ లోడ్ చేసి సేవలను ఉచితంగా పొందేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. పట్టణ ప్రజలు పురమిత్ర యాప్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు. ఈసమావేశంలో మునిసిపల్, సచివాలయ సిబ్బంది, ప్రిన్సిపల్ ముజీబ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరంలో ఆనంద ఉత్సవాలతో ముగిసిన మొహరం వేడుకలు

**గురువారం నిర్వహించిన చివరి ఘట్టం షహదత్ వేడుకలు. షహదత్ వేడుకలను తిలకించేందుకు భారీగా తరలివచ్చిన పలు గ్రామాలకు చెందిన భక్తజన సందోహం. అగ్నిగుండంలోని నిప్పు కణాలపై నడిచి తమ భక్తిని చాటుకున్న యువకులు.**








**కొమరోలు పెన్ పవర్ జూలై 17**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో గత వారం రోజుల క్రితం ప్రారంభమైన మొహరం( పీర్ల పండుగ )వేడుకలు గురువారం నిర్వహించిన షహదత్( పీర్లను స్నానానికి తరలించే ఘట్టం) తో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాలతో, ఘనంగా ముగిశాయి. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని అల్లినగరం గ్రామంలో గత వారం పీర్ల చావిడిలో పీర్లను ప్రతిష్ఠించారు. దీనితో ఆ గ్రామంలో తప్పెట్ల మోతలతో, మేళ తాళాల సంగీతంతో సందడి వాతావరణం నెలకొన్నది .14వ తేదీ చిన్న సరిగేసు ను ,15వ తేదీ పగలు సరిగేసును ఘనంగా నిర్వహించారు .16వ తేదీన పెద్ద సరిగేసును అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. ఆ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాల తిలకించేందుకు, పీర్ల జాబిడిలో నిర్వహించిన ఫాతిహాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కులమతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా తరలివచ్చి పీర్లకు నైవేద్యం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పీర్లను గుమ్మటాలు, షేరాలతో, వెండి గొడుగులతో అలంకరించి గ్రామంలోని వీధులలో మేళ తాళాలు ,తప్పెట్లతో ఊరేగింపు నిర్వహించారు .సదరు కార్యక్రమం గురువారం ఉదయం 8 గంటల వరకు కొనసాగింది .ఆ సందర్భంగా భక్తులు పీర్లకు కానుకలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. అనంతరం పీర్లను పీర్ల చావిడికి చేర్చి ఎర్రని వస్త్రం కప్పి ఉంచారు. కాగా గురువారం మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి షహదత్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సదరు వేడుకలను తిలకించేందుకు అలినగరం గ్రామంతో పాటు పలు గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలిరావడంతో పీర్ల చావిడి ప్రాంగణం ,పరిసర వీధులు భక్తజన సందోహంతో నిండి కిటకిటలాడాయి .తప్పెట్ల మోతలు, మేళతాళాల, సంగీతం మధ్య పీర్లను పీర్ల సావిడి నుంచి వెలికి తీసి కొద్దిసేపు అగ్నిగుండం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. ఆ సందర్భంగా పలువురు భక్తులు పీర్లను ఎత్తుకొని అగ్నిగుండంలో నడిచి తమ భక్తిని చాటుకోగా, మరికొందరు యువభక్తులు అన్ని గుండంలో పరిగెత్తి భక్తిని చాటుకున్నారు .వేలాది మంది వెంట తరలిరాగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించి పేర్లను గ్రామం వెలుపలగల బావి వద్దకు చేర్చారు. అక్కడ పీర్ల కు స్నానం చేయించి శుభ్రపరచి, పెట్టెలో భద్రపరచారు, అక్కడ నిర్వహించిన ఫాతిహాల అనంతరం బావి వద్ద నుంచి పీర్ల చావడి వరకు భక్తులు అల్బిదాయో విషాద గీతాలు ఆలపిస్తూ పీర్లను పీర్ల చావిడికి చేర్చారు. అనంతరం పీర్లచావిడిలో ఫాతిహాలు నిర్వహించారు. దీనితో అల్లినగరంలో గత వారం రోజులుగా సాగిన మొహరం వేడుకలు, ఆనంద ఉత్సవాలతో ఘనంగా ముగిశాయి మొహరం వేడుకలు ఆనందోత్సవాలతో ఘనంగా ముగియటం పట్ల, ముజావర్లుగా వ్యవహరించిన ఆ గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ హర్షం వ్యక్తం చేస్తూ మొహరం వేడుకలు విజయవంతంగా ముగియుటకు, అన్ని విధాలుగా సహకరించిన అల్లినగరం పంచాయతీలోని ప్రజలందరికి, పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అల్లి నగరంలో మొహరం వేడుకలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు కొమరోలు ఎస్సై నాగరాజు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. కాగా మొహరం వేడుకలను తిలకించేందుకు దూర ప్రాంతాలలో ఉన్న ఆ గ్రామస్తులు బంధుమిత్రులు కొడుకులు కోడలు కూతుళ్లు అల్లుళ్లు కుటుంబ సపరివార సమేతంగా తరలిరావడంతో గత నాలుగు రోజులుగా అల్లినగరం తో పాటు పరిసర గ్రామాలు కొత్త శోభను సంతరించుకుని కళకళలాడాయి. అయితే మొహరం వేడుకలు ముగిసి బంధుమిత్రులు వారి స్వస్థలాలకు తిరిగి వెళ్ళిపోవటంతో గ్రామాలు కళావిహీనంగా మారి బోసిపోయాయి .

## అభివృద్ధి సంక్షేమాన్ని కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకోనివెళ్ళాలి









**పొన్నలూరు, పెన్ పవర్ జూలై 17**

ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆంధ్రప్రదేశ్ మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తెలిపారు. గురువారం మండలంలోని ముప్పాళ్ళ, రాజళ్లపాడు, కే. అగ్రహారం గ్రామాలలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. సత్య మాట్లాడుతూ కూటమి కార్యకర్తలు అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకోని వెళ్లాలని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ లోని అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఈ పథకాలు అందరికీ అందుతున్నది లేనిది తెలుసుకోవడం కూడా తమ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం అధికారంలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించే విధముగా ముందుకు వెళుతున్నామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, నాయకులు చేస్తున్న దుష్ప్రచారం నమ్మవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలిచి సంక్షేమ అభివృద్ధి పథకాలు కొనసాగించేందుకు తోడ్పడాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల భాగంగా సామాజిక పింఛన్ పెంపు, తల్లికి వందనం, దీపం పథకం కింద ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారని ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం రైతులకు అన్నదాతా సుఖీభవ కింద సాగుకు ఆర్థిక సాయం అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల నాయకులు, కర్ణ కోటిరెడ్డి, గుమ్మల్ల వెంకట్రావు,ముప్పాళ్ళ గ్రామ అధ్యక్షుడు కోణం మాధవరెడ్డి, జి రమణారెడ్డి, రాఘవరెడ్డి, మండవ మురళీమోహన్, పల్లపోతు వెంకట్రావు, దాసరి కృష్ణారావు, నరేంద్ర, మన్నేం రమణయ్య, మల్లిఖార్జున రావు డి మధుబాబు, సర్పంచ్ చిన్న మస్తాన్, రామాంజనేయులు, రమణయ్య, మల్లికార్జున, ఉన్నం శ్రీనివాసులు, సన్నమూరి నరసింహం, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, బిజెపి నాయకులు పెరిక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను మర్యాదపూర్వకంగా కలిసిన చెరుకుపల్లి వెంకటరెడ్డి, శ్యాంసుందర్ రాజు



**సి ఎస్ పురం, పెన్ పవర్, జులై 17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ప్రకాశం జిల్లా ఇన్చార్జి ఆనం రామనారాయణరెడ్డి కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన సందర్భంగా గురువారం కనిగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, శ్యామ్ సుందర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన వెంకటరెడ్డిని అభినందించారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి



**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 17**

కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయాన్ని డిఎల్డిఓ శ్రీనివాస రెడ్డి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో చెత్త సేకరణ పద్ధతులను గురించి ఆరా తీసి ప్రతిరోజూ వ్యర్థాలను సక్రమంగా సేకరించాలని అన్నారు.పారిశుద్ధ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పరిశుభ్రత పరంగా ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన అన్నారు.అధికారులు తమ సేవలను క్రమశిక్షణతో,బాధ్యతాయుతంగా నిర్వహించాలని గ్రామ అభివృద్ధికి ప్రతి కృషి చేయాలని సూచించారు.

## బిజెపి కృష్ణారావును సన్మానించిన ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై17**

మార్కాపురం ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాలపాటి వెంకటరెడ్డి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాలపాటి వెంకటరెడ్డిని పివి కృష్ణారావు సన్మానించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్గా మాలపాటి వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. రైతుబిడ్డగా ఆయనకు రైతుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తికి ఈ బాధ్యతను అందించడం శుభసూచికమని అన్నారు. మీ బాధ్యతను మీరు నిర్విఘ్నరామంగా కొనసాగించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శాతరాజు పల్లి ప్రవీణ్ కుమార్, జనసేన నాయకులతో పాటు పలువురు ప్రముఖ నాయకులు ఉన్నారు.

# సంక్షోభంలోను సంక్షేమం, అభివృద్ధి ఇదే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ఏడాదిలో ఐదేండ్ల అభివృద్ధి**

**గత వైకాపా హయాంలో అంతా ఆరాచకమే**

**నాడు వైకాపా దోచుకోవడం**

**దాచుకోవటమే పనిగాపెట్టుకున్నారు**

**రాష్ట్ర అభివృద్ధి - ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం**

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

రాష్ట్ర అభివృద్ధి- ప్రజా సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు" "కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు ఎమ్మెల్యే "ముత్తుముల అశోక్ రెడ్డి" రాచర్ల మండలంలోని చిన్నగానిపల్లె, కాల్వపల్లె గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించి, కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలో ఇచ్చిన హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఖాతాల్లో నగదును జమ చేశారని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతీ నెల ఒకటవ తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6వి వేలు, పూర్తి అంగవైకల్యం ఉన్న వారికీ 15వేల రూపాయలు ఇస్తున్నమ్మన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని, యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు . ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు సంక్షేమం కొరకు కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి "అన్నదాత సుఖీభవ" పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు.

"అన్న క్యాంటీన్లను" పునరుద్ధరించి కేవలం రూ. 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు . ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని పేర్కొన్నారు . గత వైసిపి పాలకులు, పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని ప్రకటించటం విడ్డూరమన్నారు. త్వరలోనే ఆ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు.గత వైకాపా ప్రభుత్వ నేతలు రాష్ట్రాన్నీ కొల్లగొట్టారని, ఇసుక, మట్టి, మద్యం అవినీతికి ఏదీ అనర్హం కానట్లు సర్వం దోచుకున్నారని నాటి అవినీతిని త్రవ్వేకొద్ది బయటపడుతుందని పేర్కొన్నారు . చివరకు కలియుగ దైవం వేంకటేశ్వరుని కూడా వదలక లడ్డులో కల్తీకి పాల్పడ్డారని పేర్కొన్నారు . ఇంత అవినీతికి పాల్పడిన వైకాపా నాయకులు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ప్రజల్లోకి వస్తారట. తల్లికి వందనం వేయలేదని చెపుతారా , అనేక పెట్టుబడి పెట్టె కంపెనీలు రాలేదని చెపుతారా, గ్యాస్ సిలెండర్లు ఇవ్వలేదని చెపుతారా, అమరావతి పనులు , పోలవరం పనులు పరుగులు పెట్టలేదని చెపుతారా? ఏమని చెపుతారు అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, స్థానిక నాయకులు కరిపిరెడ్డి శివారెడ్డి, రమణ, సుబ్బారాయుడు, రామిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాఘవ రెడ్డి, ముత్తుముల రాజశేఖర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 17**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉండడంతో రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఆర్యవైశ్య నాయకులు రాచపూడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అన్ని సక్రమంగా అందుతున్నాయా, లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాచపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో అంగులూరి అనిల్, కోట సురేష్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి దేవస్థానంలో పూజలు చేసిన..కదిరి పార్థసారథి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 17**

మిట్టపాలెం శ్రీ.నారాయణస్వామి దేవస్థానంలో గురువారం ఆరాధన మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి నారాయణ స్వామిని దర్శించుకొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ పై విజిలెన్స్ విచారణ జరిపించండి

**వీరిఅక్రమ ఆదాయం**

**నెలకి సుమారు 60000**



**కావలి పెన్ పవర్ జూలై 17**

కావలి పట్టణంలో సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ మరియు వారి సిబ్బంది రోజు రోజుకి వారి అక్రమాలు మితి మీరు పోతున్నాయి వారిని నియంత్రించే శక్తి ఉన్నత అధికారులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. కావలి పట్టణంలో ఒక భవనాన్ని నిర్మించడానికి ఇంజనీర్ దగ్గర ప్లాన్ వేసినప్పటికీ ఆ ప్లాన్ సంబంధిత సచివాలయాలకి వెళ్ళాలి. కానీ ఒకే సచివాలయానికి ఇంజనీర్లు పంపిన ప్లాన్లు మాత్రమే వెళుతున్నాయి. అసలు ఈ విధంగా ఎందుకు జరుగుతుంది. సచివాలయంలో ప్లాన్కొరకు అప్లై చేస్తే సెక్రటరీ అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఏదో వంకతో ప్లాన్ ని రిజెక్ట్ చేస్తారు. అడిగిన నగదు ఇస్తే ఓకే చేస్తారు ఈ మధ్యకాలంలో ఇలాంటి సచివాలయంలో ఎన్నో జరగడం విశేషం ఎంతోమంది ఇతని బాధితులు ఉన్నారు. రిజెక్ట్ చేసినందువల్ల ఆ భవన నిర్మించే యజమానికి మరియు ఇంజనీర్ కి ఎన్నో సమస్యలు తలెత్తుతాయి.కానీ ఈ సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ ప్రస్తుతం బుడంగుంట సచివాలయంలో ప ని వచ్చేస్తున్నారు. ఇతని నెల ఆదాయం సుమారు 60 వేల రూపాయల దాకా ఉంటుందని అంచనా వీరిపై గతంలో ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఉన్నత అధికారులు చూసి చూడనట్టుగా వెళ్లారు దాన్ని ఈ ప్లానింగ్ సెక్రటరీ అనువుగా తీసుకొని మితిమీరిన లంచాలతో ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ ఉన్నారు. వీటిపై విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ జరిపి వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# ఘనంగా శ్రీ నారాయణ స్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు







**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 17**

మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి ఆరాధన మహోత్సవ వేడుకలను గురువారం శ్రీ నారాయణస్వామి ఆలయ కార్య నిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు శ్రీ నారాయణస్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలతో స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి గణపతి పూజ, పుణ్యాహవాసనం అనంతరం అఖండ దీపారాధన పంచగవ్య ప్రాశన, కలసస్థాపన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి మహా నారాయణ కుష్మాండ హోమములు పూర్ణహుతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారిని పలు రకాల పుష్పాలతో అలంకరించారు పండితుల వేదమంత్రోచ్చారణలతో హోమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా చీఫ్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి కుటుంబ సభ్యులు, నన్నసాని ప్రసాదు కుటుంబ సభ్యులు, ముడిమాల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హోమాలను దర్శించి భక్తులు హారతులు సమర్పిస్తూ పూజలు నిర్వహించారు అనంతరం మేళ తాళాలు నడుమ శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కీర్తిశేషులు కొమ్మినేని పెద్ద ఆది నారాయణ కుటుంబ సభ్యులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మంత్రోచ్చారణలతో స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు తదుపరి నల్లమడుగుల గ్రామమునకు చెందిన ముడుమాల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు మరియు కిష్టం పల్లి గ్రామమునకు చెందిన ముడుమాల పేరారెడ్డి కుమారుడు ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కోలాటం నిర్వహించారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, గుంటుపల్లి సుబ్బరాయుడు అరుణ కుటుంబ సభ్యులు, కొమ్మినేని సరోజనమ్మ, అమడసాని బాల కేశవరెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, చావా వెంకటసుబ్బయ్య ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్‌ను అందజేసిన పోలీసులు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 17**

మార్కాపురం మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ షేక్ కరిముల్లాకు ఈనెల 16వ తేదీ రాత్రి కంభం రోడ్డులోని ఓ హోటల్ లో బ్యాగ్ దొరికింది.ఆయన దానిని మార్కాపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పట్టణ ఎస్ఐ సైదుబాబు బ్యాగ్ ఎవరిది అని విచారణ చేశారు. మార్కాపురం పట్టణంలోని కరెంట్ ఆఫీస్ వెనుక వైపు నివాసం నివాసం ఉంటున్న మాజీ ఆర్మీ ఉద్యోగి షేక్ మహమ్మద్ రఫీ దా గుర్తించి సతీమణికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కౌన్సిలర్ కరీముల్లాకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

## మేనకూరులో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి ఘన స్వాగతం పలికిన కట్టా వెంకటరమణారెడ్డి

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం నాయుడుపేట మండలం లోని మేనకూరు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు టీడీపీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లకు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి,నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నల్లు కస్తూరయ్య లు శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేనకూరులోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీ రామ మందిరంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి.. పేదల పెన్నిధి

**19 మంది లబ్దిదారులకు 11 లక్షల 62 వేల రూపాయల చెక్కులు పంపిణీ**

**లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి చెక్కులు అందజేసిన వసంత లక్ష్మి**







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 17**

మార్కాపురం పట్టణం, రూరల్ పరిధిలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి అందజేశారు. గురువారం మొత్తం 19 మంది లబ్దిదారులకు 11 లక్షల 62 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసంత లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం చంద్రచంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి, ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన వసంత లక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

## :ఏడాదిలో 3 కోట్ల రూపాయలతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

అప్పులు ఉన్న పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తూనే ఉన్నారని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. 29 మంది లబ్ధిదారులకు గురువారం తన కార్యాలయంలో 31 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే ఏడాదిలో 315 మంది లబ్ధిదారులకు 3 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్క నియోజకవర్గానికి ఏడాదికి మూడు కోట్ల రూపాయలు పంపిణీ చేస్తే రాష్ట్రం మొత్తం ఎన్ని కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారో ప్రజలు గమనించాలని అన్నారు. ఓవైపు అప్పులు ఉన్న మరోవైపు పేద ప్రజల ఆరోగ్యం ముఖ్యమని చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తూనే ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. చెక్కుల పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ముచ్చు వేణు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఆల్ సలాం కార్ వీలర్ అలైన్మెంట్ ను ప్రారంభించినక ఎమ్మెల్యే







**కందుకూరు పెన్ పవర్,జూలై17**

పట్టణంలోని ఓవీ రోడ్ లో నూతనంగా నిర్మించిన ఆల్ సలాం కార్ వీలర్, ఫోమ్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ జాకీర్ ఆహ్వానం మేరకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు. ముందుగా సర్వీసింగ్ సెంటర్ ఓపెనింగ్ విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు కి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలని సూచించారు. మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, రూబీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా జర్నలిస్టు సంఘం నాయకుని పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జులై 17**

పొదిలిలో గురువారం నాడు జర్నలిస్టుల సంఘం నాయకుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి పొదిలి తాలూకా జర్నలిస్టుల సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డే వేణు పుట్టినరోజు వేడుకలను పట్టణంలో నీ వేణు డాక్యుమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, దస్తావేజుల లేఖరులు పాల్గొని జర్నలిస్టు వేణు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఇటువంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు అలాగే వేణు ద్వారా బర్తడే కేక్ ను కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నర్రా వెంకటేశ్వర రెడ్డి, పింగళి భాను చందర్, ముల్లా బడే, అంకిరెడ్డి, ఆచారి, కొండలు, దస్తావేజుల లేఖరులు సీతారామయ్య, భాను , చిరంజీవి, కోటి, రాముడు, పి జనార్ధన్, కే శ్రీను, వరదరాయుడు, నాగార్జున, అబ్దుల్లా, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు

## పిల్లల్లో పోషక లోపాలను-తగిన మోతాదులో ఆహారం గుర్తించాలి

### ఐ సి డి ఎస్ సూపర్వైజర్ షేక్ షాను

**సీతారాంపురం పెన్ పవర్డజూలై 17**

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల్లో పోషక లోపాలను గుర్తించి వారికి తగిన మోతాదులో ఆహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె గురువారం మండలంలోని పోలంగారిపల్లి, బసినేనిపల్లి ఏసీ నగర్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లల్లో పోషక లోపాలను గుర్తించేందుకు పిల్లల ఎత్తు, బరువులను సక్రమంగా నమోదు చేయాలన్నారు. మెనూ ప్రకారం గర్భిణీలు,బాలింతలు,పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలని,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వన్నారు. కిశోర వికాసం ద్వారా బాలికల్లో అవగాహన కల్పించి బాల్యవివాహాలను నిర్మూలించాలన్నారు. అనంతరం ముఖ ఆధారిత రేషన్,పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు సులోచన,సంపూర్ణ, హుస్సేన్బీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా తరగతులకు శుభారంభం

### పూజా కార్యక్రమాలతో మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం



**కందుకూరు పెన్ పవర్, జూలై 17:**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం తరగతులు బుధవారం పూజా కార్యక్రమాల నడుమ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవికుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ వరపర్ల హరి బాబు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిప్లొమా విద్యతో విద్యార్థులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో నైపుణ్యాలను కలిగి ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతారు. ప్రాక్టికల్ నైపుణ్యాలకు మా కళాశాలలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పరిశ్రమలతో అనుబంధంతో విద్యార్థులకు ట్రైనింగ్, ప్లేస్మెంట్ అవకాశాలు కల్పిస్తున్నాం అని తెలిపారు. అలాగే, ఈ ఏడాది 100 శాతం అడ్మిషన్లతో మా కళాశాలను విశ్వసించి తమ పిల్లలను అప్పగించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. డా. చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల నాణ్యమైన బోధనతో విద్యార్థులను పరిశ్రమలకు తగినవారిగా తీర్చిదిద్దుతోంది. కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తున్నాం అని పేర్కొన్నారు. వరపర్ల హరి బాబు మాట్లాడుతూ డిప్లొమా అనేది కేవలం సాధారణ కోర్సు కాదు. జీవితానికి దారి చూపించే శిక్షణా మార్గం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడెమిక్ ఇన్ఛార్జ్ షేక్ నాగుల మీరావలి, ఏవో దాసరి కొండల రావు, విభాగాధిపతులైన డా. కె. పావని, డా. షేక్ సురియా, డా. కె. సుబ్బా రెడ్డి, డా. గద్దె సురేష్, డా. కె. సింగయ్య, డా. రాఘవ శర్మ, డా. మీరా షరీఫ్ షేక్, డా. మోహన రావు, మాలకొండ రాయుడు మరియు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికి భోజన విందు ఏర్పాటు చేశారు.

## శ్యామ్ మాదిగ పార్థివ దేహానికి నివాళులర్పించిన పిల్లి మాణిక్యరావు



**కందుకూరు పెన్ పవర్, జూలై 17:**

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సూరపోగు శ్యామ్ మాదిగ మరణించిన విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు కందుకూరు ఆది ఆంధ్ర కాలనీ లోని వారి ఇంటి వద్దకు విచ్చేసి శ్యామ్ మాదిగ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ ఎమ్మార్పీస్ ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసి ఎంతోమందికి అండగా నిలించిన గొప్ప నాయకుడు శ్యామ్ మాదిగ అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారు లేని లోటు ఎవరూ తీర్చలేదని ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి వెంట పర్చూరు పార్లమెంటు తెలుగు యువత నాయకులు ఉసురుపాటి సురేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, ఎస్సీ సెల్ కందుకూరు నియోజకవర్గం అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, వలేటివారిపాలెం తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శికామణి, చదలవాడ ఇమ్మానియేల్, ఉచ్చులూరి సుబ్బారావు, చదలవాడ సురేంద్ర, ఉచ్చులూరి నిరంజన్, గోచిపాతల కొండయ్య, మద్దాలి రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు జి రవికుమార్ మాదిగ, చదలవాడ కిట్టు మాదిగ, గౌడ్ పేరు మహేష్, చదలవాడ నాగభూషణం ఎం. ఈ. ఎఫ్ నాయకులు, గ్రామస్తులు యువకులు పాల్గొని నివాళులర్పించారు.



## మీ సోదరుడిగా మీకు అండగా ఉంటా

### మీ ఆదరణ ఎన్నటికి మర్చిపోను

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**ఉలవపాడు పెన్ పవర్, జూలై 17:**

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం కరేడు పంచాయతీలోని భట్టి సోమయ్యపాలెం, అలగాయపాలెం గ్రామాలలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. ముందుగా భట్టి సోమాయపాలెం లోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టపు కాపులు, గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను వివరించడం తోపాటు కరేడు ప్రాంతంలో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి రైతులలో ఉన్న అపోహలను నివృత్తి చేశారు. గ్రామస్తులు ఎవరు రకరకాల వ్యక్తులు నమ్మపలికే మాటలు, అపోహలు నమ్మవద్దని చెప్పారు. ఈ ప్రాంతంలో రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు రానివ్వనని వారికి హామీ ఇచ్చారు. గత ఎన్నికలలో మీరు చూపిన ఆదరణ మర్చిపోనని.. మీ సోదరుడిగా పని చేస్తానని ఈ ప్రాంత రైతులకు అండగా ఉంటానని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టంగా సూచనలు చేశారని రైతుల పంట పొలాలు పై తొందరపడవద్దని చెప్పారన్నారు. గ్రామంలోని ఇళ్లకు కాని, పొలాలకు కాని ఎటువంటి ఇబ్బందులు రావని తెలిపారు. ఇసుక పొలాలను, రెండు కార్లు పండే పంట పొలాలను తీసుకోవడం లేదని ఎవరు ఆందోళన చెందవద్దని కరేడు ప్రాంత రైతులను కోరారు. రెండు, మూడు గ్రామాలకు సంభందించి వారి ఇష్టానుసారం వారికి మెరుగైన వసతులపై నమ్మకం కల్పించిన తర్వాతే పునరావాస కల్పన జరుగుతుందని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పర్ఫెక్ట్ గా అందే బాధ్యత తీసుకుంటానని.. ఆ గ్రామాలకు చెందిన యువకులకు ఉద్యోగ కల్పన కోసం ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడానన్నారు. మార్కెట్ వాల్యూ కంటే మెరుగ్గా భూమిని ఇచ్చే రైతులకు నగదును ఇప్పిస్తానన్నారు. అవసరమైతే సీఎం చంద్రబాబు దగ్గరికి ఈ పంచాయతీలోని రైతులను తీసుకువెళ్లి మాట్లాడిస్తానని చెప్పారు. మీకు ఎటువంటి అనుమానాలు ఉన్న నేరుగా నాతో మాట్లాడాలని లేదా అధికారులతో చర్చించాలని ఎమ్మెల్యే రైతులను కోరారు. ఎమ్మెల్యే తెలిపిన వివరాలు, ఇచ్చిన హామీతో కార్యక్రమంలో పాల్గొన్న బట్టి సోమయ్య పాలెం, పట్టపు కాపులు, రైతులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటికి స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వారికి వివరించారు. ఇక ఏమైనా సమస్యలు ఉన్నాయనని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పలువురు చెప్పిన పనులను అక్కడే ఉన్న అధికారులకు చెప్పి వెంటనే చేయండని సూచించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి సీనియర్ నాయకులు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, సుబ్బారావు, ఇతర స్థానిక నాయకులు ఉన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఎరువులు, పురుగుమందుల, దుకాణాల్లో అకస్మిక తనిఖీలు







**కావలి : పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 17**

కావలి పట్టణంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల, దుకాణాల్లో గురువారం కమిషనర్ రేట్, విజిలెన్స్, వ్యవసాయ శాఖ డిపార్ట్మెంట్, నుంచి వచ్చిన బృందం కావలి మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ లలిత ఆధ్వర్యంలో పట్టణంలోని నాగార్జున సీడ్స్, సిరి సీడ్స్, షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాణ్యత పరమైన అంశాలు, స్టాక్ వివరాల లభ్యత, స్టాకు రిజిస్టర్లు ,ఫారం ఏ, లైసెన్స్ కాపీలు , క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలని స్టాక్ వివరాలను స్టాక్ రిజిస్టర్ లో ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. అలాగే ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సిహెచ్ రవికుమార్, సి.ఐ రాఘవరావు, ఒంగోల్ ఏ డి ఏ, డి.ఏ.ఓ .నెల్లూరు నరసాజి తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు మున్సిపాలిటీకి జాతీయ,రాష్ట్ర స్థాయిలో అవార్డులు



**పలమనేరు పెన్ పవర్ జులై 17**

మున్సిపాలిటీ నందు ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 సంవత్సరానికి పలమనేరు పురపాలక సంఘం నందు పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక ప్రతిభ కనబరిచారు.ఇందుకు గాను పురపాలక సంఘానికి జాతీయ స్థాయిలో 386 ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకు కైవసం చేసుకొందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి బుధవారం తెలిపారు. ఇలాగే పురపాలక సంఘంలో తడి-చెత్త పొడి చెత్త, ఇంటి వద్దనే విడి విడిగా సేకరించుట, క్రమ పద్ధతిలో వేరు చేయుట మరియు,నీటి వనరుల శుభ్రత వంటివి అవార్డు రావడానికి దోహద పడిందని ఆయన అన్నారు. ఇందుకు కృషి చేసిన పారిశుద్ధ్య కార్మికులను అతని ప్రత్యేకంగా అభినందించారు.


## వ్యర్థ రహిత రైల్వే స్టేషన్‌గా తిరుపతి!



**తిరుపతి/ పెన్ పవర్/ జూలై 17**

తిరుపతి రైల్వే స్టేషన్‌ను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. గురువారం స్టేషన్ మేనేజర్ శ్రీ చిన్నప రెడ్డి అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రైల్వే స్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు స్పష్టమైన దిశా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్ల దందాను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు సూచించారు. తిరుపతి నుండి మరిన్ని స్టేషన్లకు రైలు మార్గాలను విస్తరించాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ మురళీ కృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు వై.ఎస్. బాబు, డా. ఎన్.బి. హర్షవర్ధన్ రెడ్డి, ఎస్. ముబారక్ బాషా, బి. సప్తగిరి రాజు, ఎన్. యువరాజులు నాయుడు, సాకం జయప్రసాద్, కె. గిరిజ, ఎస్. నోముశంకర్ పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ వాహనం...






**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 17**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామంలో ఉన్న ఎంఎస్ అగర్వాల్ కంపెనీకి వస్తున్న లారీలు అతివేగంగా వెళుతుండడంతో కానూరు, పెన్నేపల్లి గ్రామాల ప్రజలు ప్రాణాలు పిడికిట్టు లో పెట్టుకొని ఉన్నామని వాపోతున్నారు. బుధవారం రోజున ఐరన్ లోడ్ తో వెళ్తున్న లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ మార్గంలో ప్రయాణించే గ్రామాల ప్రజలు వాహనదారులు రోడ్డు మీద వెళ్లాలంటే భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఆ కంపెనీకి పాత ఐరన్ లోడుతో వెళ్తున్న లారీలో నుంచి చీలలు రాల్లడంతో వాహనాల టైర్లకు గుచ్చుకొని పంచర్ కావడంతో సమయానికి గమ్యాన్ని చెరలేక లేక తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, కంపెనీ యాజమాన్యం స్పందించి చొరవ తీసుకోవాలని వాపోతున్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో.... అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం....

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం వేగవంతంగా పనిచేయండి.... టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను...





**సీతారామపురం పెన్ పవర్ జూలై 17**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను పేర్కొన్నారు. గురువారం సీతారామపురంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారామపురం మండలంలో ఇప్పటికే ప్రారంభించామని అయితే సీతారామపురం మండలంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం కొద్దిగా వెనకంజలో ఉందని కావున గ్రామ గ్రామాన ప్రతి కూటమి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న పథకాల సంక్షేమ లద్దిని ప్రజలకు వివరించి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద ప్రతి దుకాణం వద్దకు వెళ్లి కరపత్రాలను పంచుతూ కూటమీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాటిలబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు,సోమన బోయిన రాజశేఖర్(రాజా), గాజులపల్లి చంద్రారెడ్డి, పసుపులేటి వికాస్ బాబు (విక్కీ),ముత్తురు వెంకటసుబ్బయ్య, ఆలూరి వెంకటరమణయ్య, తురక వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్, నల్లి రామయ్య, తోట ఏడుకొండలు, పెద్ద గౌస్, విజయ్, తమ్మిశెట్టి రమణయ్య, శేఖర్, దాదిపోయిన లక్ష్మయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు అంకితం

### మేయర్ డాక్టర్ శిరీష -సహచర కార్పొరేటర్లకు, కమిషనర్ గారి నేతృత్వం లోని అధికారులు, సిబ్బందికి అభినందనలు

**తిరుపతి/పెన్ పవర్/జూలై 17**

భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు "స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు" ను తిరుపతి నగర ప్రజల తరపున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటన లో తెలిపారు. జస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో నూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్టపతి గారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య గార్ల తో కలిపి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు. జస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ గారి నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాల కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్టపతి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే అది మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు మహిళలకు , బలహీన వర్గాల వారి కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాదాన్యత మాజీ శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి గారు నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయినదని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మనం చేస్తున్నాం కాబట్టే 2020 - 24 కు జస్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు



తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నగర పరిశుభ్రతను , అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా

నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

## వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేవీ నాయుడు

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 17**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రావులపాడు గ్రామానికి చెందిన టిడిపి సూళ్లూరుపేట నియోజకవర్గం రైతు విభాగ ఉపాధ్యక్షుడు కె.వి నాయుడు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు పాల్గొన్నారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకలియుగ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు రమేష్ రెడ్డిపాల్గొన్నారు.



## విహెచ్టి ప్లాంట్ ను పునరుద్దిస్తాం రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ మా లేపాటి







**కావలి పెన్ పవర్ జులై 17**

రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు గురువారం కృష్ణాజిల్లా నూజివీడులోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ సమగ్ర మరియు ఆవిరి ఉష్ణ సముదాయాన్ని సందర్శించారు. ఇక్కడే ఆగ్రో అధికారులైన శ్రీనివాస్ రామ్ బాజీలతో కలిసి కొంతసేపు చర్చించారు నిర్వీరం చేసి రైతులకు అన్యాయం చేశారని, ప్రస్తుతం ఈ ప్లాంట్ పై ప్రత్యేక దృష్టి పెట్టి దీన్ని పూర్వవైభాన్ని తీసుకొస్తామని ఆగ్రో చైర్మన్ మాలపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఈ ప్లాంట్ ను ఆధునికరించి కూరగాయలు పండ్లు ఆకుకూరలు శుద్ధిచేసి అన్ని రాష్ట్రాలకు మరియు దేశాలకు ఎగుమతి చేస్తూ సుమారు 500 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు వేలాదిమంది రైతులకు జీవన ఉపాధిని పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరితగతిన ఈ ప్లాంట్కుపూర్వ వైభవాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్ పై అవగాహన సదస్సు



**సీతారాంపురం పెన్ పవర్డజూలై 17**

స్థానిక పి హెచ్ సి నందు సూపర్వైజర్స్ స్టాప్ ఆశా కార్యకర్తలు అందరికీ బుధవారం ఉదయం క్లోరోసిస్ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్లోరోసిస్ ఆఫీసర్ డాక్టర్ దివ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఫ్లోరోసిస్ అనునది ముఖ్యముగా మనం త్రాగే వాటర్ నందు 1.5%ఆఆఖ% కంటే ఎక్కువగా ఉంటే పిల్లల్లో డెంటల్ ఫ్లోరోసిస్ వచ్చునని తర్వాత అది స్కెలిటన్ ఫ్లోరోసిస్ గా అభివృద్ధి చెందునని ఆమె వివరించారు. ప్రతి ఒక్కరూ కాన్ వాటర్ తాగవలెను అని బోర్ వాటర్ తాగువద్దని చెప్పారు హెల్త్ స్టాప్ అందరూ ప్రతి స్కూలు నందు మూడు నాలుగు ఐదు తరగతులు విద్యార్థులకు పరీక్షలు చేసి డెంటల్ ఫ్లోరోసిస్ ను గుర్తించవలనని చెప్పడం జరిగింది ప్రతి గురువారం ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్ తో పాటు విటమిన్ సి టాబ్లెట్స్ ఇవ్వవలెనని పిల్లలకు డైలీ మిల్క్ త్రాగవలెను . ఫ్రూట్స్ తినడం వలన క్లోరోసిన్ నివారించనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డిఆర్ఏ స్వప్న డిఆర్. సాయి నిఖిల్ జిల్లా క్లోరోసిస్ ల్యాబ్ టెక్నీషియన్ హెల్త్ స్టాప్స్ పాల్గొన్నారు.

# ఏపీలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్.ఎస్.ఎమ్.ఈ పార్కులు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్






**చిత్తూరు పెన్ పవర్ జులై 17**

రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎం.ఎస్.ఎం.ఈ. పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎం.ఎస్.ఎమ్.ఈ పార్కులు,స్వర్ణ ఆంధ్ర, పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన,స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామయోజన.తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గురువారం మధ్యాహ్నం చిత్తూరుజిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నందు కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి,అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్ తో బాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ.. ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలోనూ ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు భూములను గుర్తించాలని,రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పట్టణాలు,గ్రామాలూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ముఖ్యంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కారణంగా ఆరోగ్యంపై కలిగించే దుష్ప్రభాలపై ప్రజలకు అవగాహన కలిగించి, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కార్యక్రమం కింద గుర్తించబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్ విజయానంద్ కు తెలియజేస్తూ.. జిల్లాలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎం.ఎస్.ఎం.ఈ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.నగిరి,కుప్పం,జీడీ నెల్లూరు నియోజక వర్గాలలో ప్రత్యేక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలోని కొన్ని గ్రామాల పనులలో స్థానిక అవసరాల ననుసరించి కొన్ని పనులు మార్పులు చేసిప్రతిపాదనలు రూపొందించామని, వాటిని త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 65,451 బంగారు కుటుంబాలు గుర్తించినట్లు వెల్లడించారు.వీటిలో కుటుంబాలను దత్తత తీసుకున్నారని,ఇంకా కుటుంబాలు దత్తత కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు.ఆగస్టు నెల మొదటి వారం లోపు 1,93,424 కుటుంబాల దత్తత లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు ముమ్మరం చేసామని అన్నారు.నియోజకవర్గాల వారీగా వివరాలను వెల్లడిస్తూ చిత్తూరు - 7,953,గంగాధర నెల్లూరు(ఎస్ సి)-11,573,కుప్పం -10,407,నగరి- 5135, పలమనేరు -10,106, పుంగనూరు -9,541, పూతలపట్టు -10,736 మొత్తం : 65,451 కుటుంబాలు ఉన్నట్లు వివరించారు.పీ4 కేవలం దాతృత్వ కార్యక్రమం కాదని,గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించి,స్వయంగా ఇతర గ్రామాలకు సహాయపడే శాశ్వత సామాజిక ఉద్యమంగా భావించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# పి ఫోర్ అభివృద్ధి పదంలో కూటమి ప్రభుత్వం





**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,జులై 17 :**

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో పట్టణం లోని 6,10 ,11 వ వార్డ్ సచివాలయం (ఇరిగేషన్ క్వార్టర్స్,) యందు పి 4 కార్యక్రమంలో బంగారు కుటుంబము కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఆలోచన విధానంతోకూటమి ప్రభుత్వం చేపట్టిన 4% అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు ఈ వార్డ్ సభలో తల్లికి వందనం ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు వచ్చాయని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మహిళలు ధన్యవాదాలు తెలిపారు. వార్డ్ ప్రజలు వద్ద నుంచి కొన్ని ఫిర్యాదులు తీసుకొని వచ్చారు అందులో ఒకటి స్థానిక కొత్తపేట బాలికల ఉన్నత పాఠశాల వద్ద మా పిల్లలకు విద్యార్థులతో కొంత మంది ఆకతాయిలు ఎవతేసింగ్ చేస్తుండరూ, అని మహిళలు చెప్పారు వెంటనే షాకీరాలి ఎమ్మెల్యే ద్వారా వన్ టౌన్ సి ఐ గోపి మాట్లాడారు వెంటనే సి ఐ గోపి అక్కడకి పోలీస్ సిబ్బంది నీ పంపారు సమస్యను తెలియజేసి స్కూల్ వద్ద పికెటింగ్ ఎమ్మెల్యే ద్వారా ఏర్పాటు చేశారు,అలాగే కొంతమంది డాక్రా మహిళలు.ఆర్ పి లు వార్డ్ లలో సమైక్య మరియు డ్వాక్రా గ్రూపులు నడుపుటకు ఒక ప్రదేశాన్ని చూపాలని కోరారు ఆ సమస్యను కూడా మన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పి పరిష్కరిస్తామని. మహిళా గ్రూపు సభ్యులకు చెప్పడం జరిగింది మరియు టిట్ కో ఇల్లు త్వరగా ఇవ్వాలని కోరారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామని వార్డు నాయకులు తెలిపినారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి. షాకిర్ అలీ. టౌన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఖాదర్ బాషా. 73వ బూత్ ఇంచార్జ్ లోకేష్. పదో వార్డు నాయకులు సి ఎస్ మస్తాన్. మధుసూదన్ రావు బి. రమేష్.6వ వార్డు నాయకులు మునరాజా యాదవ్. తీర్థం వెంకటేశులు మరియు సచివాలయ సిబ్బంది. మునిసిపల్ అధికారులు. ఆర్ పి లో మరియు పెద్ద ఎత్తున వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# దూరవిద్య ద్వారా ఉన్నత చదువులు చదువు కోవచ్చు

## ఎమ్ఈఓ లీలారాణి

**పలమనేరు పెన్ పవర్ జులై 17**

పాఠశాలల్లో చదువుకునే అవకాశం లేని బాలబాలికలకు మరియు వయోజనులకు విద్యను అందించేందుకు దేశంలోనే ప్రథమంగా 1991 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏపీ ఓపెన్ స్కూల్ దూరవిద్యా విధానాన్ని ప్రారంభించిందని ఎంఇఓ లీలారాణి అన్నారు. ఇందుకు 2008-09 విద్యా సంవత్సరంలో ఈ విధానం ద్వారా నూతనంగా ఎస్ఎస్సి కోర్సును మరియు ఇంటర్మీడియట్ కోర్సులు ప్రవేశపెట్టిందని అన్నారు.ఈ నేపథ్యంలో బుధవారం పట్టణంలోని ఉన్నత బాలుర పాఠశాల నందు మండలంలోని ప్రధానోపాధ్యాయులకు మరియు సిఆర్పి లకి ఎంఈఓలు లీలారాణి, మరియు బాలసు బ్రమణ్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. చదువుకు దూరమైన వారికి,బడి మధ్యలో మానేసిన వారికి ఎస్ఎస్సి లో ఫెయిల్ అయిన వారికి మరియు 14 సంవత్సరంలో నిండి చదవగలిగి,పరిజ్ఞానం కలిగి ఎటువంటి విద్యార్హతలు లేనప్పటికీ ఆగస్టు 31 నాటికి పదో తరగతి పరీక్షలకు అర్హత కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ నందు ప్రవేశానికి పదవ తరగతి పూర్తి చేసి ఆగస్టు 31 2025 నాటికి 15 సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఈ దూర విద్యా విధానం ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్న దన్నారు. కావున ఈ మంచి అవకాశాన్ని వినియో గించు కోవాలని సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించ బడతాయని,ఇష్టమైన ఏమైనా ఐదు సబ్జెక్టులలో కోర్సు పూర్తి చేయవచ్చునని, ఉచిత పాఠ్య పుస్తకాలు ఇంటికి పంపించబడునని,మహిళలు ఎస్సీ ఎస్టీ మరియు బిసి మైనారిటీలు దివ్యాంగులు ట్రాన్స్ జెండర్లు మరియు మాజీ సైనికు ఉద్యోగులకు కూడా రాయితీ ఇవ్వబడుతుందన్నారు. తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ బాషలలో కోర్సుఉంటుందని,కాల వ్యవధి పదవ తరగతికి ఒక సంవత్సరం ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు ఉంటాయని, అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరీకి పురుషులకు రూ.1300 ఇతరులు అనగా మహిళలు ఎస్టీ ఎస్టీ బీసీ మైనార్టీలకు దివ్యాంగులకు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు రూ.900లను ప్రభుత్వం నిర్ణయించిందని ఆమె అన్నారు.ఇంటర్మీడియట్ విషయానికి వస్తే జనరల్ కేటగిరీ పురుషులకు 1400 ఇతరులు అనగా వెనుకబడిన వర్గాలకు ఎస్సై ఎస్టీ బీసీలకు దివ్యాంగులకు ట్రాన్స్జెంటర్లు మరియు ఎక్స్ సర్వీస్ మెన్ లకు 1100 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించడమైనది 150 రూపాయలు మరియు ప్రాక్టికల్స్ కలిగిన పెద్ద సబ్జెక్టుకు అదనంగా వంద రూపాయలు అవుతుందని తెలియజేయడం జరిగింది ఏపీ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ గా గుర్తించిన గవర్నమెంట్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల యందు సెలవు రోజులలో 30రోజుల తరగతులు ఉంటాయని, షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తామని, ఇంటర్మీడియట్ సైన్స్ సబ్జెక్టుకు 24 ప్రాక్టికల్ తరగతులు నిర్వహించబడతాయని, అదేవిధంగా 2025 26 విద్యా సంవత్సరంలో ఏపీ ఓపెన్ స్కూల్ కోర్సులో ప్రవేశం పొందు ఆసక్తి కలిగిన విద్యార్థులకు లేదా వ్యక్తులకు అధ్యాపకులు స్వయంగా ఇంటర్నెట్ ద్వారా లేదా ఏదైనా ఏపీ ఆన్లైన్ కేంద్రాల ద్వారా లేదా గ్రామ వార్డు సచివాలయం ద్వారా ఎస్ఎస్సి నందు ప్రవేశ స్తు నమోదు చేసుకోవచ్చునని అన్నారు.కావున వ్యక్తిగత సెల్ నెంబర్ ఆధార్ నెంబర్ ప్రవేశ దరఖాస్తులు నమోదు చేసుకోవాలని,ప్రవేశ నమోదుకు సంబంధించిన సమాచారం కోసం కోర్స్ డైరెక్టర్ షంషీర్ 8008600274,అసిస్టెంట్ కో డైరెక్టర్ సుబ్రహ్మణ్యం 7032487652 సంప్రదించ వలసిందిగా కోరారు.




# ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు పెన్ పవర్ జులై 17:**

ప్రభుత్వ పాఠశాల లను సందర్శించి,విద్యార్థులకు ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పి4 క్రింద పేదలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి వెంటనే రిజిస్టర్ చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో,ఎంపీడీఓ లతో,మున్సిపల్ కమిషనర్లతో 4%, స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర , సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలను జారీచేసారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 19వ తేదీన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా 3వ శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంత మొందిద్దాం అనే నినాదంతో కార్యక్రమాలు చేయాలనీ ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు.ప్రతి గ్రామం లో,వార్డులలో,మండల స్థాయిలో 3వ శనివారం కార్యక్రమాలు నిర్వహించాలని, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని తెలిపారు.మున్సిపల్ కమీషనర్లు అందుకు తగ్గ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించాలని డిపిఓను ఆదేశించారు. మండల స్థాయిలో 100 మొక్కలను నాటాలని సూచించారు.ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొనే మహిళలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను,ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం పై అవగాహన పెంచాలన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ బాటిల్ల వాడకంను తగ్గించి నట్లయితే ప్లాస్టిక్ వినియోగంను అదుపు చేయవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభ్యున్నతికి శ్రీకారం చుట్టిందని,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి4 విధానంపై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామసభలు,



ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 65వేల కుటుంబాలను పి-4 కింద గుర్తించడం జరిగిందని, నెల 17,18 తేదీల్లో సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. జూలై 21వ తేదీ నుంచి ఆగస్టు వరకు రీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఈ సారి నిజంగా అర్హత కలిగిన పేదకుటుంబాల్నే గుర్తించేలా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించి జూలై 21 నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అసలైన అర్హులను గుర్తించాలని తెలిపారు.ఈ సర్వే ద్వారా అర్హులైన కుటుంబాలను జాబితాలో చేర్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.సర్వేలో ఇంటి నిర్మాణం,త్రాగునీటి అవసరం వంటి మౌలిక వసతులు అవసరమైన వారిని గుర్తించాలని తెలిపారు.రీవెరిఫికేషన్ పూర్తయ్యాక,తుది జాబితా ఆధారంగా మార్గదర్శుల్ని సంప్ర దించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమవు తోంది.జిల్లాకు చెందిన బడా పారిశ్రామిక వేత్తలు,ఎన్ ఆర్ ఐ లను సంప్రదించి బంగారు కుటుంబాలను ఆదుకోవాలని కోరనున్నారు.గుర్తించిన బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకున్న మార్గదర్శులు ఆయా కుటుంబాలకు అవసరమైన విద్య, వైద్యం,మౌలిక వసతుల్ని సమకూర్చనున్నారు. జెడ్పి సిఈఓ,డ్వామా పీడీ,సిపిఓ,జిఎం డిఐసి, డిఆర్డిఏ పిడి తదితర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో మండలాల లోని ఎంపీడీవోలు మరియు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ఇంటింటి సర్వే నిర్వహించేందుకు సూచనలు చేయాలన్నారు.ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు అర్హులను గుర్తించడంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ హాబిటేషన్స్ లో మరికొన్ని కుటుంబాలను ఈ కార్యక్రమం కింద నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి :**

జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, నీటికాలుష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని,ఎక్కడా నీటినిల్వలు లేకుండా చూడాలని,క్లోరిన్ , బ్లీచింగ్ స్ప్రే చేసి పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని సూచించారు.జిల్లా పంచాయతి అధికారి, డి.ఎం.హెచ్.ఓ, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ , జిల్లా పరిషత్ సి.ఈ.ఓ లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, ఎటువంటి సంఘటన జరిగినా వీరే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ఈ.ఓ.పి.ఆర్.డి లు, మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.